# మనం వరంగల్
## ఉమ్మడి జిల్లా అనుబంధం

శుక్రవారం, సెప్టెంబర్ 8 2023 పేజీలు









### ఉచిత చేప పిల్లల పంపిణీతో
# మత్స్యకారుల జీవితాలలో వెలుగులు

**-ఎమ్మెల్యే అరూరి**

**పర్వతగిరి, సెప్టెంబర్ 7, మనం న్యూస్ :** మత్స్యకారుల కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ఉచిత చేప పిల్లల పంపిణి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. పర్వతగిరి మండలం అన్నారం చెరువులో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేసి 35000 వేల రూపాయల విలువగల 45000 వేల ఉచిత చేప పిల్లలను వదిలారు. అనంతరం ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి సంబందించిన 10 లక్షల ప్రొసీడింగ్ కాపీని గ్రామస్తులకు అందజేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ హయాంలో మత్స్య కార్మికుల కష్టాలు తీరాయని వారు ఆర్థికంగా ఎదిగాలని, డబ్బులు పెట్టి చేపపిల్లలను పెంచే స్తోమత లేని వారికి వంద శాతం సబ్సిడీతో ఉచితంగా చేప పిల్లలను పంపిణి చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రమేనని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మత్స్య కార్మికుల కోసం సొసైటీ ఏర్పాటు చేసి హక్కులు కల్పించిన ఏకైక రాష్ట్రం కూడా తెలంగాణ రాష్ట్రమేనని అన్నారు. చేప పిల్లల పెంపకం ద్వారా మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నిండాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### నాపై ఎన్ని కుట్రలు పన్నిన
# ప్రజలు కాంగ్రెస్ వైపే ఉన్నారు

**నాయిని రాజేందర్ రెడ్డి**

**హనుమకొండ, సెప్టెంబర్ 7, మనం ప్రతినిధి :** కాంగ్రెస్ పార్టీ సంకల్ప యాత్రలో భాగంగా ఈ రోజు హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అద్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 31 వ డివిజన్ లో (న్యూ శాయంపేట్) ఇందిరా గాంధీ బొమ్మ దగ్గరి నుండి ప్రారంభమై గొల్లవాడ, పద్మశాలివాడ, గాంధీ స్ట్రీట్, రైల్వే గేటు, వేల్పుల వాడ, బొడ్రాయి మీదుగా సాగి ఎస్.సి. కాలని వద్ద ముగిసింది. ఈ సందర్భంగా కాలని వాసులతో మాట్లడుతూ వారి సమస్యలు తెలుసుకున్నారు.అనంతరం నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ...బడుగు బలహీన వర్గాల పార్టీ కాంగ్రె, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి జరుగుతుంది..డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో శాయంపేటలో ఎస్.సి.లకు ఇచ్చిన




భూమి పట్టాలను లాక్కోవడం జరిగింది. ఇంతవరకు ఏ ఒక్కరికి డబల్ బెడ్ రూమ్ ఇవ్వలేదు.వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పెన్షన్లకు -మిగతా 2లో

### అభివృద్ధి పనులను
# త్వరితగతిన పూర్తి చేయండి

**-కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా**
**-సెంట్రల్ మీడియన్ లలో ప్లాంటేషన్, లాండ్రో మార్ట్, సెకండరీ ట్రాన్స్ఫర్మేషన్లు, ఎస్టీపి పనుల ప్రగతి పరిశీలన**




**వరంగల్, సెప్టెంబర్ 7, మనం ప్రతినిధి :** అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిడబ్ల్యుఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా అధికారులను ఆదేశించారు. గురువారం గ్రేటర్ వరంగల్ నగరం పోతన నగర్ లో కొనసాగుతున్న లాండ్రో మార్ట్, సెకండరీ ట్రాన్స్ఫర్మేషన్, బాలసముద్రం లోని సెకండరీ ట్రాన్స్ఫర్మేషన్లు, ప్రగతి నగర్ లో జరుగుతున్న ఎస్టీపి పనుల పురోగతిని పరిశీలించి, ఆయా పనుల యంత్రాల బిగింపు, సివిల్ వర్క్ పూర్తయందని, మొక్కలతో పరిసరాలు అలంకరించడంతో పాటు ఫీనిషింగ్ పనులు పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ రాంపూర్ గ్రాండ్ ఎంట్రెన్స్ ప్రాంతం నుండి మడికొండ, కాజీపేట్, సుబేదారి, పబ్లిక్ గార్డెన్స్, ప్రాంతాలలో కమిషనర్ క్షేత్రస్థాయిలో పర్యటించి పారిశుధ్యాన్ని, సెంట్రల్ మీడియన్ లలో ప్లాంటేషన్ లను పరిశీలించి ప్లాంటేషన్ తోపాటు గ్యాప్ ఫీల్డింగ్స్ పూర్తి చేసి ఆయా ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. కమిషనర్ వెంట సిఎంహెచ్ఓ డా రాజేష్, ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, హెచ్ఓ రమేష్, ఈఈ లు, రాజయ్య, డీఈ రవీకుమార్, ఏఈ లు తదితరులు పాల్గొన్నారు.



### కిట్స్ వరంగల్ క్యాంపస్‌లో
# 5వ అంతర్జాతీయ సదస్సు పోస్టర్ ఆవిష్కరణ



**హసన్‌పర్తి, సెప్టెంబర్ 7, మనం న్యూస్ :** ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం (ఈసిఈ), కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ వరంగల్ (కిట్స్‌డబ్ల్యు) వారు కంప్యూటర్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీస్ (ఐసి3టి-2023) పై 5 వ స్కోపస్ ఇండెక్సింగ్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌ను అక్టోబర్ 6-7, 2023 లో నిర్వహిస్తోంది అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక్ రెడ్డి తెలిపారు. ఈ కాన్ఫరెన్స్ పోస్టర్, బ్రోచర్‌ను స్ప్రింగర్ ఆమోదించిన ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ (ఐసి) బృందం సభ్యులతో కలిసి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక్ రెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా మాజీ రాజ్యసభ ఎంపీ, కిట్స్ వరంగల్ ఛైర్మన్ కెప్టెన్ వి లక్ష్మీకాంత రావు, కోశాధికారి పి నారాయణరెడ్డి, హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే, -మిగతా 2లో



## దాతలు ముందుకు రావాలి



**నర్మెట్ట, సెప్టెంబర్ 7, మనం న్యూస్ :** మండలంలోని గుంటూరుపల్లి గ్రామానికి చెందిన కట్ల తార రాములు పెద్ద కుమార్తె యాగు శోభ మనుమడు అభిషేక్ ఆలిండియా మెడికల్ సైన్స్ భువనేశ్వరి లో ఎంబీబీఎస్ సీటు వచ్చినటువంటి అపార్మెంట్ లెటర్ చూపిస్తూ కడు పేదరికంలో ఉండి కష్టపడి చదివించి ఎంబిబిఎస్ సీటు కోసం మూడు లక్షలు అప్పుచేసి అప్పు చేసి ఖర్చు పెట్టినారు. అయినప్పటికీ ఖర్చులు సరిపోకపోవడంతో పుస్తకాల కోసం మరి ఇతర అవసరాల నిమిత్తం ఎవరైనా దాతలు ముందుకు వచ్చి ఆదుకోవాలని ప్రాధేయపడుచున్నారు.

## భారత్ జోడో యాత్రకు సంవత్సరం పూర్తి

### -ర్యాలీ నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు



**లింగాల ఘనపురం, సెప్టెంబర్ 7, మనం న్యూస్ :** రాహుల్ గాంధీ చేపట్టిన యాత్ర గురువారం నాటికీ సంవత్సరం పూర్తి అయినా సందర్భంగా మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొల్లూరి నర్సింహులు(శివ కుమార్) ఆధ్వర్యంలో ఘనంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు శివ కుమార్, రాష్ట్ర నాయకుడు కిసరా దిలీప్ రెడ్డి మాట్లాడుతూ ఏఐసీసీ, టిపిసీసీ పిలుపు మేరకు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ర్యాలీ నిర్వహించామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాబోయే రోజులలో ప్రజల ఆశీర్వాదంతో అధికారం చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు పోరెడ్డి మల్లారెడ్డి, లింగాల గణపురం సర్పంచ్ సాధం విజయ మనోహర్, ఎంపిటిసి కే బిక్షపతి, నియోజకవర్గం యూత్ నాయకుడు బస్వాగాని అనిల్, చిటకోరు సంపత్, వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పలు శుభకార్యాలలో పాల్గొన్న ఎమ్మెల్యే నరేందర్





**వరంగల్ టౌన్, సెప్టెంబర్ 7, మనం న్యూస్ :** వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ గురువారం పలు శుభకార్యాలలో పాల్గొన్నారు. వరంగల్ నాని గార్డెన్స్ లో ఖిలా వరంగల్ కు చెందిన కొప్పుల శ్రీనివాస్ కుమార్తె విమల వివాహ వేడుకకు, అన్నపూర్ణ ఫంక్షన్ హాల్లో 38 డివిజన్ ఆర్పీ శోభ కుమార్తె సౌమ్య వివాహమునకు, అభిరామ్ గార్డెన్స్ లో జరిగిన ఇంటిలిజెన్స్ నవీన్ కుమార్తె పూజ రెడ్డి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వెంట పలువురు బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

# ప్యాకేజీ నాయకులకు విమర్శించే అర్హత లేదు




**పర్వతగిరి, సెప్టెంబర్ 7, మనం న్యూస్ :** ఎర్రబెల్లి స్వర్ణ దంపతులను విమర్శించే స్థాయి ప్యాకేజీకి అమ్ముడు పోయే నాయకులకు లేదని పర్వతగిరి మండలంలోని కార్యకర్తలను మోసం చేసిన ఘనత మీదే అని పర్వతగిరి మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు ప్యాకేజీ నాయకులపై మండిపడ్డారు. ఈ మేరకు పర్వతగిరి మండలం దౌలత్ నగర్ గ్రామంలో పర్వతగిరి మండల నాయకులు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల సీనియర్ నాయకులు అబ్రపూరి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ మాలోతు కాంతమ్మ ఒక ప్రకటనలో మాట్లాడుతు పర్వతగిరి మండలంలో అనిల్ రావు అనే వ్యక్తి వల్ల పర్వతగిరి మండల కార్యకర్తలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు, పార్టీకి జిల్లా నాయకత్వానికి వ్యతిరేకంగా మాట్లాడితే ఊరుకునే వారు ఎవరూ లేరని,మీ వ్యక్తిగత స్వలాభం కోసం కొత్త నాయకులు వస్తే పాతవారిని విడిచిపెట్టి అమ్ముడుపోయే నాయకులు గత 40 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం పార్టీ సిద్ధాంతాల కోసం పనిచేస్తున్న ఎర్రబెల్లి స్వర్ణ దంపతులను విమర్శించే స్థాయి మీలాంటి అమ్ముడుపోయే నాయకులకు లేదని విమర్శించారు.గత ఎన్నికలలో మీరు చేసిన మోసాలు మండల ప్రజలందరికీ తెలుసని అనిల్ రావు అనే వ్యక్తి వల్ల మండలంలో పార్టీకి నష్టం జరుగుతుందని అలాంటి వ్యక్తిపై జిల్లా నాయకత్వం, రాష్ట్ర నాయకత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఐదు ఎంపిటిసిలు గెలిపించామని గొప్పలు చెప్పుకునే నాయకులు ఏ ఎంపిటిసి కి సహాయం చేశారో చెప్పాలని అన్నారు. దౌలత్ నగర్ గ్రామ సర్పంచ్ మరియు ఎంపీటీసీ సొసైటీ ఎలక్షన్స్ టైములో సర్పంచ్ ఎలక్షన్స్ కి గాని ఎంపిటిసి ఎలక్షన్స్ కి గాని సొసైటీ ఎలక్షన్స్ కి ఒక్క రూపాయి కూడా ఇవ్వకూడదండా అధికార పార్టీ ఎలక్షన్ లో పాల్గొన్న మేము సర్పంచ్ ఎంపీటీసీ సొసైటీ ఎలక్షన్ లో ఎవ్వరి సహాయం లేకుండా విజయం సాధించాము అని ధీమా వ్యక్తం చేశారు.మండల కాంగ్రెస్ పార్టీ సక్రమంగా ఉంటే ఆ రోజు ఎంపీపీ పదవి పర్వతగిరి కాంగ్రెస్ పార్టీ గెలిచేది, అందులో జడ్పీటీసి గా జాటోత్ శ్రీనివాస్ గెలిచేది ఉండే ఆ రోజు మండల కాంగ్రెస్ లీడర్ మరియు వారి కొమ్ము కాసే నాయకులు బి ఫామ్ లు ఇచ్చి వారికి ఏలాంటి నమ్మకం ఇవ్వని యెడల పర్వతగిరి మండలం లో కాంగ్రెస్ పార్టీ ఓడిపోయింది, వారిని మేము నమ్ముకోలేదు. మేము ఎంపీటీసి మరియు సర్పంచ్ ఉప్ప సర్పంచ్ పదవులను దౌలత్ నగర్ గ్రామంలో కైవసం చేసుకున్నాము. పార్టీ ఫండ్ వస్తే పంచుకున్న నాయకులు ఎమ్మెల్యే పోటీ చేసిన దేవయ్యను మోసం చేసి ఆయన ఇచ్చిన డబ్బులు తీసుకొని మండలానికి ఎలాంటి డబ్బులు రాలేదని చెప్పినా మాయగాడు ఈ అనిల్ రావు అని చెప్పారు.

గతంలో ఎమ్మెల్యేగా పోటీ చేసిన స్వర్ణమ్మను

పర్వతగిరి మండలం నుండే అతి తక్కువ ఓట్లు పడే విధంగా దయాకర్ రావుతో కుమ్మక్కైన వ్యక్తులు ఈరోజు అదే స్వర్ణమ్మ మీద ఆరోపణ చేయడం సరికాదని అన్నారు, వెంటనే క్షమాపణ చెప్పకుంటే గ్రామంలో తిరగనివ్వమని హెచ్చరించారు. మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్ కార్యకర్తలను తన ఇష్టానుసారంగా తిడితే ఎవరు ఊరుకునే పరిస్థితి ఉండదని దయాకర్ రావుకు సన్నిహితంగా ఉన్న వ్యక్తికి మండల అధ్యక్షులు ఇచ్చి పార్టీ ఎంతో నష్టపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.పార్టీ అభివృద్ధి చెందాలంటే ఇలాంటి అమ్ముడుపోయే నాయకులను పక్కనపెట్టి పార్టీ కోసం పనిచేసే నాయకులను ప్రోత్సహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో దౌలత్ నగర్ గ్రామ ఎంపీటీసీ మాలోత్ కాంతమ్మ లాలు నాయక్,జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఆడెపు కుమారస్వామి,గ్రామ పార్టీ అధ్యక్షులు కత్తుల వెంకన్న,జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పుల్లూరి దిలీప్,సోషల్ మీడియా ఇంచార్జ్ ఎర్రభోయిన సాంబరాజు, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కత్తుల శ్రీనివాస్ ,మాలోతు శ్రీనివాస్,మండల యూత్ కాంగ్రెస్ నాయకులు నీరటి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధికి

# రూ. 25 కోట్లు మంజూరు ఇప్పించాం

**-ఇంకా చేయాల్సింది చాలా ఉంది**

**-ప్రజలు ఆదరిస్తే ఇంకా అభివృద్ధి చేస్తా**

**పల్లె రాజేశ్వర్ రెడ్డి ..రాజయ్య సహకారం తీసుకుంటా**

**-ఎమ్మెల్సీ కడియం శ్రీహరి**



**స్టేషన్ఘన్పూర్, సెప్టెంబర్ 7, మనం న్యూస్ :** స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ అభివృద్ధికి 65 కోట్ల నిధులు హెచ్చించామని ఇంకా అభివృద్ధి చేయాల్సింది చాలా ఉన్నదని తప్పకుండా ప్రజలు నన్ను ఆదరిస్తే రానున్న రోజులలో నియోజకవర్గాన్ని నెంబర్ వన్ గా చేస్తానని ఈ ఎన్నికలలో ఎమ్మెల్సీ పల్లె రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రాజయ్య సహకారం, ఇతర ప్రజాప్రతినిధుల సహకారం తప్పకుండా తీసుకుంటానని మాజీ ఉప ముఖ్యమంత్రి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. స్టేషన్ఘన్పూర్ డివిజన్ కేంద్రంలోని మాజీ మార్కెట్ చైర్మన్ సిహెచ్ నరేందర్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నా రాజకీయ జీవితం 1994 నుండి ప్రారంభమైందని ఇక్కడి ప్రజలు ఇక్కడి ప్రజలు 2014, 2018 లో నాకు మంచి అవకాశం ఇచ్చారని కేసీఆర్ ఆశీర్వాదముతో ఉపముఖ్యమంత్రిగా ఎమ్మెల్సీగా, పార్లమెంటు మెంబర్ గా పని చేశానని 30 సంవత్సరాల రాజకీయాలలో ఎప్పుడూ ప్రజల మధ్యనే ఉన్నానని ప్రజల కోసం పనిచేశానని మళ్లీ 2023 ఎన్నికలలో కేసీఆర్ నాకు అవకాశం ఇచ్చాడని అవకాశాన్ని తప్పకుండా సద్వినియోగం చేసుకుంటానని వారన్నారు. నియోజకవర్గంలోని ఏడు మండలాలకు కోట్లాది రూపాయల మంజూరు చేసినానని తప్పకుండా అట్టి పనులను ప్రజలకు అంది విధంగా కృషి చేస్తానన్నారు. పార్టీలో చిన్న చిన్న సమస్యలు ఉంటాయని అవి తప్పకుండా సమసిపోతాయని కాంగ్రెస్, బిజెపి లను ఓడించేందుకు టిఆర్ఎస్ పార్టీలోని ప్రతి నాయకుడు ప్రజాప్రతినిధి కార్యకర్త తమ శక్తి వంచన లేకుండా పనిచేస్తారని ఆయన అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షులు జడ్పీ చైర్మన్ సంపత్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ కృష్ణారెడ్డి, సిహెచ్ నరేందర్ రెడ్డి, జడ్పిటిసి బేబీ శ్రీనివాస్, ఎంపీపీ జయశ్రీ రాంబాబు, బెల్దే వెంకన్న అయోధ్య బాబు, భూర్ల లత శంకర్, బాలరాజు సారంగపాణి, గన్ను నరసింహులు, రజాక్ యాదవ్, మాజీ జెడ్పిటిసి స్వామి నాయక్, రాజేష్ నాయక్, ఎండి యాకూబ్ పాషా, నీల గట్టయ్య, మాజీ సర్పంచ్ ప్రభాకర్, ఎల్మకంటి నాగరాజు లతోపాటు వివిధ మండలాలకు చెందిన సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# స్పందన మానసిక మనోవికాస కేంద్రంలో శ్రీ కృష్ణజన్మాష్టమి వేడుకలు

**-పాల్గొన్న ఏసిపి కిరణ్ కుమార్, డాక్టర్ అనితా రెడ్డి**



**బాలసముద్రం, సెప్టెంబర్ 7, మనం న్యూస్ :** జాతీయ వినియోగదారుల తెలంగాణ రాష్ట్ర వైస్ చైర్మన్, అనురాగ్ సొసైటీ ప్రెసిడెంట్ డాక్టర్ అనితా రెడ్డి అధ్యక్షతన హనుమకొండ లోని స్పందన మానసిక మనోవికాస కేంద్రంలో శ్రీకృష్ణజన్మాష్టమి సందర్భంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హన్మకొండ ఏసిపి కిరణ్ కుమార్, డాక్టర్ అనితా రెడ్డి విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం ఉట్టి కొట్టి వేడుకలు జరుపుకున్నారు. పిల్లలు శ్రీ కృష్ణుడు, గోపికల వేషధారులై అందరిని అలరించారు. పిమ్మట పిల్లలు పాటలు పాడి డాన్స్ లు చేసి అలరించారు. ఈ సందర్భంగా ఏసిపి కిరణ్ కుమార్, అనితా రెడ్డి మాట్లాడుతూ నార్మల్ పిల్లలను తయారు చేయడం సులువే కాని ఇలాంటి పిల్లలను తాయారు చేయడం ఎంతో ఓర్పు తో కూడుకున్నది అని అభినందించారు, కల్మషము ఎరుగని ఈ పిల్లల మధ్య శ్రీకృష్ణజన్మాష్టమి పండుగ జరుపుకోవడం సంతోషముగా ఉందని, పండుగ అంటేనే మనం మాత్రమే సంతోషముగా ఉండడం కాదని పది మందిని సంతోష పెట్టడం నిజమైన పండుగ అని డాక్టర్ అనితా రెడ్డి, కిరణ్ కుమార్ అన్నారు, సుచరిత, రాజేందర్ రెడ్డి, వసుధ, హరిత, పిల్లలు పాల్గొన్నారు. పిమ్మట పిల్లలకు మిఠాయిలును అందించారు.

# పంట నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందించాలి

**-భూక్యా గోపాల్ నాయక్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నిర్లక్ష్య ధోరణి**

**-అవలంబించిన వ్యవసాయ అధికారి పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్..**



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 7, మనం న్యూస్ :** చెన్నారావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ మండల అద్యక్షులు భూక్య గోపాల్ నాయక్ మాట్లాడుతూ గతంలో కురిసిన వడ గండ్ల వర్షానికి మొక్కజొన్న, మిర్చి, వరి పంటలు దెబ్బ తిని రైతులు నష్టపోయిన ఘటన మన అందరికి తెలిసిందే.. చెన్నారావు పేట మండల పరిధిలో పలు గ్రామాల్లో ఎంతో మంది రైతులు నష్టపోయినారు. అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులకు భూమి లేకున్నా కూడా వారికి లక్షల రూపాయల నష్టపరిహారం చెక్కులు మంజూరు చేసినారు. భూమి ఉండి కూడా పంట పండించి పంట నష్టపోయిన నిజమైన రైతులకు పంట నష్టం పరిహారం ఇవ్వకుండా వ్యవసాయ అధికారులు, రెవిన్యూ అధికారులు అధికార పార్టీ నాయకులతో కుమ్మక్కై కేవలం అధికార పార్టీకి సంబంధించిన వారికే నష్ట పరిహారం చెక్కులను మంజూరు చేసారని, అలాగే పంట నష్టం జరగని గ్రామాలలో కూడా టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు లబ్ధి చేకూరే విధంగా అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు అధికారులు కుమ్మక్కై తెరాస కార్యకర్తలకు లబ్ధి చేకూర్చారని ఆవేదన వ్యక్తం చేసారు.వ్యవసాయ అధికారులు తూతూ మంత్రంగా సర్వే చేసి ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారని అన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ నర్సంపేట నియోజకవర్గ పరిధిలో పర్యటించి అన్ని పంటలకు నష్ట పరిహారం అందిస్తామని చెప్పి ఇప్పుడేమో కేవలం మొక్కజొన్న పంట నష్ట పరిహారం అందించి చేతులు దులుపుకోవాలని చూస్తున్నారని అన్నారు. ప్రభుత్వానికి స్థానిక ఎమ్మెల్యేకి చిత్త శుద్ధి ఉంటే నష్ట పోయిన ప్రతి రైతును ఆదుకోవాలని అన్ని పంటలకు నష్ట పరిహరం అందించాలని డిమాండ్ చేసారు. ఎన్నికలు రోబోతున్నాయని ఎదో తూతూ మంత్రంగా కొంత మంది రైతులకు ఇచ్చి చేతులు దులుపుకుంటే ఊరుకునేది లేదని కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. అలాగే నిర్లక్ష్యంగా వ్యవహరించిన వ్యవసాయ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని లేనిచో రైతులు, కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని రైతులకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉంటాయని కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నన్నెబొయిన రమేష్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ లు సర్పంచులు సిద్దేన రమేష్, తప్పేట రమేష్, సర్పంచ్ భద్రు నాయక్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్య బాస్కర్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు రూపిక శ్రవణ్ కుమార్, వివిధ గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు ఏటుకూరి జయరాజ్, బాలు నాయక్, హనుమ నాయక్, రాందాస్, నాయకులు కొనపురం సీనియర్ నాయకులు తాటికొండ బ్రహ్మయ్య, బొంత సారయ్య, చిట్టె లింగయ్య, జోరు వీరయ్య, వీరు నాయక్, జోసెఫ్, మోహన్ రెడ్డి, హంస భద్రయ్య, జైపాల్ రెడ్డి, వీరేందర్ నాథ్, వీరస్వామి, లక్క రాజు, విజేందర్, శ్రీను, మరాఠీ రవి, భద్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# 18వ సారి ఓ పాజిటివ్ రక్తదానం చేసిన వరంగల్ పోలీస్ కానిస్టేబుల్



**వరంగల్ టౌన్, సెప్టెంబర్ 7, మనం న్యూస్ :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నల్లబెల్లి పోలీస్ స్టేషన్లో పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న నిజాంపల్లీ గ్రామం గోరికొత్తపల్లి మండలం, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కొత్తపల్లి ఐలయ్య - పద్మ దంపతుల ప్రథమ పుత్రుడు అత్యవసర సమయంలో ఉన్నవారికి ఓ పాజిటివ్ రక్తదానం చేస్తున్న రక్తదాత కొత్తపల్లి రాజు అజారా హాస్పిటల్ హనుమకొండ లో కరీంనగర్ జిల్లాకు చెందిన సుమలత కు అత్యవసరంగా ఓ పాజిటివ్ రక్తం అవసరం ఉండగా బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), కొత్తకొండ అరుణ్ కుమార్ కు భర్త అశోక్ ద్వారా సమాచారం తెలుసుకున్న వెంటనే "కొత్తపల్లి రాజు" సమాచారం ఇవ్వడం జరిగింది. వెంటనే స్పందించిన వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కొత్తపల్లి రాజు 18వ సారి ఓ పాజిటివ్ రక్తదానం చేయడం జరిగింది. రక్తదానం చేసిన కొత్తపల్లి రాజు ను పోలీస్ ఉన్నతాధికారులు అభినందించడం జరిగింది.

## వైస్ చైర్మన్ కు బాల్నే పరామర్శ



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 7, మనం న్యూస్ :** రోడ్డు ప్రమాదంలో గాయపడి వరంగల్ లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సొసైటి వైస్ చైర్మన్ చింతకింది వంశీని బిఆర్ఎస్ మండల నాయకులు బాల్నే వెంకన్న, కొండవీటి ప్రదీప్ కుమార్ పరామర్శించారు . ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.

## గంగమ్మ తెప్పోత్సవ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే నరేందర్



**వరంగల్ కరీమాబాద్, సెప్టెంబర్ 7, మనం న్యూస్ :** గంగమ్మ వారోత్సవాలు-2023 లో భాగంగా ఉర్సు చెరువు (రంగ సముద్రం)లో గంగమ్మ తెప్పోత్సవ కార్యక్రమానికి వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరై మైసమ్మ దేవాలయం వద్ద కొబ్బరికాయ కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మరుపల్ల రవి, డివిజన్ అధ్యక్షులు పూజారి విజయ్, గంగ పుత్ర పెద్దలు బైరి ముత్తి లింగం, గోపు కనకయ్య, బైరి నాగరాజు, గోపు ఉప్పలయ్య, గోపు సాగర్, బైరి వెంకన్న, గోపు మేఘరాజు, మాకుల కృష్ణ, కూసా చక్రపాణి తదితరులు హాజరయ్యారు



